ప్రజాశక్తి
గురువారం 22 ఆగస్టు 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల





వర్షాలు లేక.. సాగు సాగక..

- పనుల కోసం ఇక్కట్లు
- పూట గడవని వైనం
- వలస బాటలో ప్రజలు



వలసలు వెళ్తున్న కూలీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సకాలంలో వర్షాలు కురవలేదు. ఖరీఫ్‌లో పంటలు అంతంత మాత్రంగానే ఉంది. ఉపాధి పనులు కూడా లేవు. దీంతో పేదలు, సన్న చిన్న కారు రైతులు వలసబాట పడుతున్నారు. మూట ముల్లే సర్దుకొని చంటి పిల్లలతో సహా పల్నాడు ప్రాంతానికి వలస బాట పడుతున్నారు. రెండు, మూడు నెలల పాటు ఆ ప్రాంతంలోనే కాయ కష్టం చేసుకొని వర్షాలు కురిసి వ్యవసాయ పనులు దొరికితే తిరిగి సొంత గ్రామాలకు వస్తామని చెబుతున్నారు. అప్పటి వరకూ వలసలతోనే గడపక తప్పదని వారు పేర్కొంటున్నారు.

ఖరీఫ్‌లో సాగు అంతంత మాత్రమే..

యర్రగొండపాలెం మండలంలో ఖరీఫ్‌లో పంటలు అంతంత మాత్రంగానే సాగు చేశారు. ఈ పాటికే రైతులు పొలాలను దున్ని సాగుకు సిద్ధం చేశారు. వర్షం కురిస్తే పంటలు చేసుకుందుకు విత్తనాలు తెచ్చుకొని ఇళ్లలో భద్ర పరుచుకున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 7,719 హెక్టార్లు సాధారణ సాగు లక్ష్యం, ఇప్పటి వరకూ కేవలం 716 హెక్టార్లలో వివిధ పంటలు సాగ య్యాయి. దీంతో కూలీలకు వ్యవసాయ పనులు దొరకడం గగనంగా మారింది.

ఉపాధి పనులకు బ్రేక్..

వైసిపి ప్రభుత్వం మారి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్న వారిని తొలగించే కార్యక్రమంలో ఉన్నారు. ఇప్పటి వరకూ అధికారం లేకపోవడం, ప్రస్తుతం అధికారం 2లో

ఎన్నికలకు ముందు సాగిన భూకబ్జాలు.. నకిలీ స్టాంపులతో అక్రమ రిజిస్ట్రేషన్లు.. ప్రైవేటు ప్లాట్ల ఆక్రమణలు ఇపుడు రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బ కొడుతున్నాయి. జిల్లాలో ఎవరైనా వచ్చి భూమి కొనాలంటేనే భయపడుతున్నారు. ప్రకాశం జిల్లా అనగానే ఆ భూమి సక్రమంగా ఉందోలేదో అంటున్నారు.



రియల్ ఎస్టేట్‌పై నకిలీ స్టాంపుల దెబ్బ

- ప్రభుత్వం మారినా పుంజుకోని వ్యాపారం
- భూకబ్జాల ప్రభావంతో నిలిచిన కొనుగోళ్లు
- రాజధాని వైపు చూస్తున్న కొనుగోలు దారులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

నకిలీస్టాంపులు ఏస్థాయిలో కలవరపెడుతున్నాయో చెప్పాల్సిన పనిలేదు.ప్రభుత్వం మారాక రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుందని ఆశించారు. అమరావతి వద్ద ఆ పెరుగుదల కనిపిస్తోంది. ఇక్కడ మాత్రం భూకబ్జాల ప్రభావంతో పెరగకపోగా మరింత తగ్గుతోంది. కారణం భూములకు సంబంధించి పత్రాలు యజమానుల వద్ద ఉన్నప్పటికీ మార్కెట్‌లో అదే సర్వేనెంబర్లు, అదే విస్తీర్ణాలతో నకిలీపత్రాలు పుట్టించారు.ఒకటి, రెండు స్థలాలకైతే ఏదో అనుకోవచ్చు. ఖరీదైన వెంచర్లు, స్థలాలన్నిటికీ ఇదే తరహాలో పత్రాలు పుట్టించారు. దీంతో కొత్తగా ఎవరైనా భూమి కొనాలంటేనే భయపడు తున్నారు. అనవసరంగా వివాదాల్లో చిక్కుకోవడం ఎందుకనే భావనలో ఉన్నారు. ఇప్పటికే వందలాది మంది సిట్‌ను ఆశ్రయించారు.అర్జీలు ఇచ్చారు. తమ భూములను కాపాడాలని పోలీసులను కోరుతున్నారు. ఎన్నికల తర్వాత ఈ వ్యవహారం నిలిచిపోయింది. సిట్ విచారణ ఏమైందో కూడా తెలియడం లేదు.కబ్జాలు అలాగే ఉన్నాయి. వివాదాలు యథాతథంగా నడుస్తున్నాయి. కోర్టుల్లో ఉన్నవీ పేచీలుగానే ఉన్నాయి. ఎన్నికలకు ముందే చాలా మంది పోలీసుల అరెస్టుల భయంతో పారిపోయారు. వాళ్లంతా వచ్చారా ?లేదా, అనేదీ చూడాలి. మరోవైపు నకలీ అగ్రిమెంట్లు, నకిలీపత్రాలతో వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. విచారణలో జాప్యంతో మళ్లీ పంచాయతీలకు వస్తున్నాయి. మధ్యవర్తులు వీటిపై చర్చలు నడుపుతున్నారు. కొత్తకొత్త కబ్జాలు తెరపైకి వస్తున్నాయి.బాధితులు పోలీసులను, మీడియాను ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తున్నారు. అదేవిధంగా అసైన్‌భూముల్లో వెంచర్లు వేసి అమ్మేశారు. కనిగిరి ప్రాంతంలోనే భారీగా ఈ తరహా వెంచర్లు వేశారు. ఇపుడు వాటిని తొలగిస్తున్నారు.కొనుగోలు చేసిన వారంతా వైసిపి నేతలను ఆశ్రయిస్తున్నారు. వీటిపైనా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో భూ వివాదాలు మరికొన్ని తెరపైకి వచ్చాయి. నిషేదిత 2లో

తెరపైకి

ఎయిర్‌పోర్ట్

- ఒంగోలులో ఏర్పాటుకు కేంద్రం ప్రకటన
- ఎయిర్‌పోర్ట్ కోసం మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల కృషి
- నేడు సమీక్షా సమావేశం
- అల్లూరు, ఆలూరులో స్థల పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు తెరపైకి వచ్చింది. త్వరలో ఒంగోలులో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో ప్రకటించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎయిర్‌పోర్ట్ కోసం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, మాగుంట



స్థల మ్యాప్‌ను పరిశీలిస్తున్న జేసీ



శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కృషి చేశారు. త్వరలోనే ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కానుండటంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకాశం జిల్లాలో గతంలో బ్రిటీష్ కాలంలో దొనకొండలో విమానాశ్రయం ఉండేది. ఇక్కడ నుంచి బ్రిటీష్ పాలకులు ఆయుధాలు, సామగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించేవారు. తరువాత కాలంలో విమానాశ్రయం శిథిలావస్థకు చేరింది. దొనకొండలో ఎయిర్‌పోర్ట్ ఆనవాళ్ళు మాత్రమే మిగిలాయి. తరువాత కాలంలో అనేక ప్రభుత్వాలు ఎయిర్‌పోర్ట్ కోసం ప్రకటనలు చేయటం తప్ప ఆచరణకు నోచుకోలేదు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రకాశం జిల్లాలో ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని ప్రకటన చేశారు. అప్పట్లో వాన్‌పిక్ భూములు 600 ఎకరాలు భూసేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన అటకెక్కింది. 2014- 19 మధ్య కాలంలో 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

భూగర్భ జలాలను కాపాడాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భూగర్భ జలవనరులను కాపాడుకోవడం, నీటి మట్టం పెంచడం ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ దిశగా ప్రజలను చైతన్యపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించుకోవడం, వాననీటిని ఒడిసిపట్టి స్థానికంగానే భూమిలోకి ఇంకేలా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రకాశం భవనంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చెక్ డ్యామ్స్ నిర్మాణం, ఫారమ్ పాండ్స్, కందకాలు, ఇంకుడు గుంతల తవ్వకం, వాల్టా చట్టం పకడ్బందీగా అమలు చేయడంపై ఆమె సమీక్షించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో భూగర్భ నీటి మట్టం గణనీయంగా పడిపోయిందని, అధిక నీటి వినియోగమే ఇందుకు కారణమని అధికారులు ఆమెకు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ ఆయా ప్రాంతాలలో సాగు, ఇతర వినియోగాలకు నీటి అవసరం, స్థానికంగా లభ్యత. తెలియజేసేలా 'వాటర్ బడ్జెట్' రూపొందించాలన్నారు. అధికంగా భూగర్భ జలాలను వినియోగించకుండా స్థానికంగా ఉన్న నీటి లభ్యత అధారంగానే పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని 2లో

రియల్‌ఎస్టేట్‌పై నకిలీస్టాంపుల దెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

భూముల్లోనూ వెంచర్లు వేసి అమ్మేశారు. ఇలాంటివన్నీ ఇపుడు రియల్‌ఎస్టేట్ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయి. ఇళ్లమధ్యలోనే అరకొరగా కొనుగోళ్లు జరుగుతున్నాయి.ఒంగోలు పట్టణంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది.వైసిపి హయాంలో జరిగిన భూకబ్జాల దెబ్బకు ఇప్పటికీ పరిస్థితి మారలేదు. ఇక్కడ భూమి లేదా ప్లాటు కొనాలంటే భయపడుతున్నారు. బయటవాళ్లు నమ్మే పరిస్థితి లేదు. కొంటే ఉంటుందా?లేదా?అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఖరీదైన భూముల్లో పేచీలు అలా ఉన్నాయి. రాజీవ్‌నగర్ భూ వివాదం పట్టణంలో తీవ్ర ప్రభావం చూపింది. నకిలీపత్రాలు కలవరపెడుతున్నాయి. దీంతో అమరావతి వైపు వెళుతున్నారు. అందరూ అక్కడే భూములు కొంటున్నారు. మరోవైపు అక్కడ నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. ఇక్కడ ఆ పరిస్థితి లేదు. ఒంగోలులో కడుతోన్న విల్లాలు కూడా పూర్తిస్థాయిలో కొనుగోళ్లు జరగలేదు. అపార్టుమెంట్లలోనూ వేగంపెరగలేదు. ఈ పరిణామాలన్నీ రియల్ ఎస్టేట్‌వ్యాపారంపై పడ్డాయి. ఈ రంగంలో పెట్టుబడులు భారీగా పడిపోయాయి. ఈ పరిణామాలన్నీ ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపుతున్నాయి.

రజక విద్యా సేవా సంఘం ఆవిర్భావం

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్ర, తెలంగాణాలోని రజక పేద విద్యార్థుల చదువుల కోసం 'రజక విద్యా సేవా సంఘం' ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు దేవలూటి శంకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెరిట్ విద్యార్థులకు, పేద విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని రజక విద్యార్థులకు తాము ఆర్థికంగా సహాయం చేస్తామని చెప్పారు. వివరాల కోసం 8096646072, 6304330529 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

అందుబాటులో 'హిమోఫీలియా వ్యాధి' వ్యాక్సిన్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో 'హిమోఫీలియా' వ్యాధికి సంబంధించిన ఇంజక్షన్ అందుబాటులో ఉన్నట్లు సూపరింటెండెంట్ ఎం సావిత్రి తెలిపారు. మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామానికి చెందిన వర్షిత్ అనే బాలుడు హిమోఫీలియా వ్యాధితో బాధపడుతుండగా జిజిహెచ్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పిడియాట్రిషన్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు బుధవారం వ్యాక్సిన్ వేశారు.

పుట్టినరోజున మొక్కలు నాటడం అభినందనీయం

ప్రజాశక్తి-కనిగిరి

ప్రతి వ్యక్తి తన పుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ సమద్ కుమారుడు షేక్ ఆదిల్ పుట్టిన రోజు సందర్భంగా కనిగిరి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్నేహితులతో కలిసి "కేకు వద్దు మొక్క ముద్దు" అనే నినాదంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పుట్టినరోజు మొక్కలు నాటడం అభినందనీయమని చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తల్లిదండ్రులు వారి బిడ్డలు పుట్టినరోజు కేకు బదులుగా ఒక మొక్క నాటితే భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడుతూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ రమణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ పి మోహన్, షేక్ అబ్దుల్ సమద్, మదర్ సేవా సమితి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఛైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్‌బాబు, ఎస్ఈఐఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 508/2023

గర్రె వెంకట సత్యనారాయణ ..వాది

వర్సెస్

దొనపాటి భాస్కర్ రెడ్డి (పోతి) వారసులు

దొనపాటి లీలావతి వగైరాలు .. ప్రతివాదులు

To

2వ ప్రతివాది చిరునామా

దొనపాటి అశోక్ రెడ్డి తండ్రి లేట్ భాస్కర్ రెడ్డి, వయస్సు 42 సంవత్సరాలు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగము, కొత్తపల్లె గ్రామము, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది నీ వగైరాల నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 28-08-2024న ఉదయం గం.10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపు కొనవలెయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం : గిద్దలూరు

తేదీ : 19-08-2024

ఇట్లు

శ్రీమతి బి.సంధ్యారాణి,

వాదిపరం అడ్వకేట్,గిద్దలూరు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL.DIST.JUDGE::GUNTUR

M.V.O.P.No:569/ 2023

Between:

JandrajupalliAnjaneyulu .. Petitioner

And

Chopana Chaitanya& Others ... Respondents

To,

R-1) ChopanaChaitanya,S/o.Srinivasa Rao,# SankuvaniGunta(Vil),Kothapatnam (Md),PrakasamDt.

(Rider of the Bike bearing No: AP39FF 1966)

R-2) Annavarapu Kalpana, D/o.Addaiah,R/o.D.No.2-15,Pragathi Colony, Ongole,Prakasam Dt.

(Owner of the Bike bearing No: AP 39 FF 1966)

పై నెంబరు O.P పిటీషనరు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్లో 1&2 వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనకకాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ది:30-08-2024 కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం.10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది : 30-08-2024

చంద్రగిరి బాబురావు,

పిటీషనరు తరపుఅడ్వకేట్,

గుంటూరు,

సెల్: 9441753067

మహారాజశ్రీ

DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO 55/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole

(వాది తరపున Asst Manager,

Y Ramana Reddy) ..... వాది

వర్సెస్

Cheduri Rajendra Prasad & 1 Others

..... ప్రతివాదులు

దావా సమన్సు

To

Opp1) Cheduri Rajendra Prasad, S/O Devadanam, senior asst, O/O Divisional Engineer A.P.C.P.D.C.L, Tarlupadu road, Markapuram, (Md)Prakasam District.

Opp2) Vuchuri Raju, S/O Jacob, Junior Accounts officer, Division office, A.P.C.P.D.C.L, Addanki (PO& MD) Bapatla (DT)

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్సు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 20.09.2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :20-09-2024

Order by

DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

దావా సమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

O.S.NO.14 of 2024

బిట్వీన్ :-

బైసాని లక్ష్మి సుజాత .... వాది

V/s

కోలా సాయి గోపిరాజు .... ప్రతివాది

To

R1) కోలా సాయి గోపిరాజు S/o రాఘవయ్య, Door No, 5-127 అయోధ్య నగర్, దేవాంగపురి, జాంద్రపేట, చీరాల మండలం.

పై నంబరు దావాను వాది, ప్రతి వాది అయిన మీపై ప్లెయింట్ పరిహారం నిమిత్తం దాఖలు చేసినారు. సదరు దావాలో మీకు దావా సమన్లు జారీ నిమిత్తం ది : 27-8-2024 వ తేదికి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన అక్షేపణలుండే ఎడల, సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని,హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

పులిగల్ల హరిబాబు బి.ఏ.ఎల్ఎల్.బి.

అడ్వకేట్ కొత్తపేట,

చీరాల - 523157.

సెల్ : 9948320308

మహారాజశ్రీ

DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO: 47/2024

CCKR. Chits &Finance (P) LTD.... Ongole

(వాది తరపున Asst Manager,

Y Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Gali Balaji & 2 Others .... ప్రతివాదులు

దావా సమన్సు

To

Opp1) Gali Balaji, S/O Narayana, S.G.Teacher,MPP school, pedda irlapadu (V) PC Palli (Md) Prakasam District.

Opp2) Kodi Nathaniel, S/O Chinna venkataiah, S.G.Teacher ,MPP school,thimmapuram main (V) Dornala (MD) Prakasam District.

Opp 3) Damsam Guravaiah, S/O guravadu,S.G.Teacher, Govt.primary school (T.W)ayyannakuntagudem (V) Dornala (Md) Prakasam District.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 20-09-2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :20-09-2024

Order by

DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

I.A NO. 411 OF 2024

O.S.NO. 14 of 2024

బిట్వీన్ :-

బైసాని లక్ష్మి సుజాత .... పిటీషనర్ /వాది

V/s

కోలా సాయిగోపిరాజు వగైరా

...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To

R1) కోలా సాయి గోపిరాజు, S/o రాఘవయ్య Door No, 5-127 అయోధ్య నగర్, దేవాంగపురి, జాంద్రపేట, చీరాల మండలం.

పై నంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీతాలూకు జాంద్రపేట యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నందుగల బంగారు ఆభరణములను జప్తు కోరుచు పిటిసినరు ఈ పిటిషనను దాఖలు చేసినారు. సదరు పిటిషనులో మీకు నోటీసు జారీ నిమిత్తం ది:27-8-2024వ తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు విషయమై మీకు ఏ విధమైన అక్షేపణ లుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషాలకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను.లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

పులిగల్ల హరిబాబు బి.ఏ.ఎల్ఎల్.బి.

అడ్వకేట్ కొత్తపేట,

చీరాల - 523157.

సెల్ : 9948320308

నోటీసు

మహారాజ శ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A NO. 412 OF 2024

O.S.NO. 14 of 2024

బిట్వీన్ :-

బైసాని లక్ష్మి సుజాత .... పిటీషనర్ /వాది

V/s

కోలా సాయిగోపిరాజు వగైరా

.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To

R1) కోలా సాయి గోపిరాజు S/o రాఘవయ్య, Door No, 5-127 అయోధ్య నగర్,దేవాంగపురి, జాంద్రపేట, చీరాల మండలం.

పై నంబరు పిటీషన్‌లో మీ తాలూకు రామలక్ష్మి కమ్యూనికేషన్ పేరున 2వ రెస్పాండెంట్ అయిన ఇండియా-1 పేమెంట్ లిమిటెడ్ బెంగళూరు వారి వద్ద గల రూ. 40 లక్షలు సెక్యూరిటీ డిపాజిట్ పైకమును జప్తు కోరుచు ఈ పిటిషను దాఖలు చేసినారు.సదరు పిటిషనులో మీకు జారీ నిమిత్తం ది : 27-8-2024 వ తేదికి వాయిదా అయిఉన్నది. వేసినారు.సదరు విషయమై మీకు ఏవిధమైన అక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10:30 నిముషాలకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని,హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

పులిగల్ల హరిబాబు బి.ఏ.ఎల్ఎల్.బి.

అడ్వకేట్ కొత్తపేట,

చీరాల - 523157.

సెల్ : 9948320308

మహారాజశ్రీ

గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 471/2023

మట్టిపల్ల దానమయ్య ...... వాది

వర్సెస్

కువ్వారపు కాశయ్య ... ప్రతివాదిటు,

కువ్వారపు కాశయ్య

తండ్రి: ఇసాక్, 45 సం॥,మోక్షగుండం గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రామిసరీ నోటు బాకీ మొత్తం వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో తేదీ: 06-09-2024న ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా నీ వకీలు ద్వారా గానీ హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

స్థలం: గిద్దలూరు

సి. హెచ్. పోలయ్య

వాది పరం అడ్వకేట్,

గిద్దలూరు

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 204/2024

వలివర్తి సావిత్రి ... వాది

మరియు

పల్లెపు శివనాగమల్లేశ్వరరావు .... ప్రతివాది

To

పల్లెపు శివ నాగమల్లేశ్వరరావు S/o హనుమయ్య, విజయనగర్ కాలనీ, ఒంగోలు టౌన్.

పై నెంబర్ దావా లో మీకు కోర్టు వారు పంపిన నోటీసులు మట్టనందున మీ నోటీసు నిమిత్తం తేది 17-09-2024 వాయిదా అయి ఉన్నది తేది 17-09-2024న ఉదయం గం 10.30 నిమిషా లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరపడి మీ ఆక్షేపణలు తెలియ చేయ వలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయ బడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వాయిదా తేది 17-09-2024

ఇట్లు

M.గంగాధరరావు

K.శివప్రసాదరావు

వాది తరపు అడ్వకేట్స్ ఒంగోలు

సెల్ నెంబర్ 9866729690

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు 1వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో

EA No:184/2024

EP No : No.51/2013

OS. No. 206/2011

ఏలూరి సుబ్బారావు ... పిటిషనర్

వర్సెస్

అయినాబత్తిన కృష్ణయ్య (died) మరియు ఇతరులు

...రెస్పాండెంట్

To.

(2వ రెస్పాండెంట్)

అయినాబత్తిన చంద్రశేఖర్, తండ్రి. లేట్ కృష్ణయ్య, Ex. CRPF Constable, పెళ్ళూరు గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు గల పిటిషనులో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది : 12-09-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయము గాగాని, లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన పిటిషన్లో మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు

తేది : 21-09-2024

ఇట్లు

పంగులూరి గోవిందయ్య,

అడ్వకేట్, ఒంగోలు.

ప్రజాశక్తి 3
గురువారం 22 ఆగస్టు 2024

పంజా విసిరిన విషజ్వరాలు

ప్రతి ఇంటిలో జ్వర పీడితులు

రోగులతో కిటకిటలాడుతున్న వైద్యశాలలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలో పల్లెలను జ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి విషజ్వరాలతో పాటు వాంతులు, విరేచనాలు ప్రబలుతున్నాయి. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల పల్లెవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రతి ఇంట్లో కనీసం ఇద్దరికి తక్కువ లేకుండా జ్వర పీడితులు ఉంటున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.

అధ్వాన పారిశుధ్యంతో ప్రబలుతున్న దోమలు

పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించకుండా అక్కడక్కడా బ్లీచింగ్ చల్లి మమ అనిపిస్తున్నారు. ఫాగింగ్ యంత్రాలు పని చేయకుండా అలంకారప్రాయంగా ఉన్నా పట్టించుకోలేదు. గ్రామాల్లో డ్రైనేజీ సరిగ్గా లేక మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా విష జ్వరాలు ప్రబలుతున్నాయి. దీనికి తోడు వాంతులు, విరేచనాలతో ప్రజలు అల్లాడుతున్నారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు 700 మంది ఓపీ రాగా అందులో వంద మందికి విష జ్వరాలు, వాంతులు, విరేచనాల కేసులు ఎక్కువగా ఉన్నాయి. ప్రతిరోజూ యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలకు వచ్చే జ్వర పీడితులు ఏ రోజుకు ఆ రోజు చికిత్సలు పొందే వారే ఎక్కువయ్యారు. బుధవారం పుల్లలచెరువు మండలంలోని పెద్ద పీఆర్‌సి తాండాకు చెందిన దేవసొత్తు మంత్రిబాయి, చిన్న పిఆర్‌సి తాండాకు చెందిన దేవసొత్తు




జ్వరంతో వైద్యశాలలో చేరిన మంత్రిబాయి, హనిమి బాయి

హనిమిబాయిలు మూడు రోజులుగా ఏరియా ఆసుపత్రిలోనే ఉండి చికిత్సలు పొందుతూ జ్వరంతో బాధపడుతున్నారు. వంద మంది దాకా జ్వర ఏ రోజుకు ఆ రోజు చికిత్సలు పొంది ఇళ్లకు వెళ్తున్నారు.

రోజుకు 500 మంది రోగులు..

ప్రతిరోజూ 500 మందికి పైగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల నుంచి రోగులు చికిత్సలు పొందేందుకు యర్రగొండపాలెం వస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. వీరే కాకుండా ఇంకా నియోజకవర్గం నుండి వందల సంఖ్యలో రోజూ వినుకొండ, మార్కాపురం, నర్సరావుపేట, గుంటూరు, విజయవాడ, ఒంగోలు తదితర పట్టణాలకు వెళ్ళి పెద్ద పెద్ద ఆసుపత్రులలో వేలకు వేలు ఖర్చు పెట్టి చికిత్సలు పొందుతున్నారు. మరి కొందరు ప్లేట్‌లెట్స్ తగ్గి పోయి నీరసంతో మంచానికే పరిమితమవుతున్నారు. జ్వరం వచ్చిందంటే ప్రైవేటు వైద్యశాలల్లో చేరితే కనీసం రూ.10 వేల నుండి రూ.30 వేలకు తగ్గకుండా ఖర్చవుతున్నట్లు రోగులు వాపోతున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

లారీ క్యాబిన్‌లో మృతదేహం లభ్యం

రెండు రోజులుగా గుండ్లపల్లి వద్ద ఆగి వున్న లారీ

దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం

ప్రజాశక్తి - మద్దిపాడు

రెండు రోజులుగా ఆగి ఉన్న లారీ క్యాబిన్‌లో మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ ఘటన మండల పరిధిలోని జాతీయ రహదారిపై గుండ్లపల్లి వద్ద పూర్ణయ్య హోటల్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్వాజాలు, తలుపులు లోడుతో ఉన్న లారీ రెండు రోజుల నుండి గుండ్లపల్లి వద్ద ఆగి వుంది. లారీ నుండి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పరిశీలించగా క్యాబిన్‌లో మృతదేహం లభ్యమైంది. మృతుడు తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, టంగుటూరు గ్రామానికి చెందిన కుంభం హరిశంకర్ రెడ్డి (36)గా పోలీసులు గుర్తించారు. హరిశంకర్ రెడ్డి తన సొంత లారీలో హైదరాబాద్ నుండి చెన్నై వెళ్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్సై శివరామయ్య తెలిపారు.

బైకు అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి - మద్దిపాడు

బైక్ అదుపుతప్పి యువ కుడు మృతి చెందిన సంఘ టన మండల పరిధిలోని దొడ్డవరం గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తాళ్లూరుకు చెందిన పుప్పాళ్ల సాయి (21) పనిమీద దొడ్డవరం వస్తుండగా కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి కింద పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. 108 వాహనంలో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

బెల్టు షాపు నిర్వాహకుడు అరెస్టు

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు మండలంలోని చెరుకూరు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేశారు. బెల్టు దుకాణం నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో పొన్నలూరు పోలీసులు బుధవారం గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి 40 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

భూగర్భ జలాలను కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో భూగర్భ జలవనరుల అధికారి విద్యా సాగర్, డ్వామా పీడీ బి.అర్జున్ రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ అలీ, డిఆర్‌డిఎ పీడీ టి.వసుంధర, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి వై.గోపీచంద్, ఎపిఎంఐపి పీడీ పివి.రమణ, ఇరిగేషన్ డిప్యూటీ ఎస్ఇ ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.



మంజూరు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ఆర్థిక సాయం మంజూరు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అనారోగ్యంతో బాధపడుతున్న ఒంగోలు నగరానికి చెందిన షేక్ మస్తాన్ వలికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,58,275లు ఆర్థిక సాయం మంజూరైంది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు నివాసంలో బుధవారం సిఎంఆర్ఎఫ్ మంజూరు ఉత్తర్వులను బాధితులకు అందజేశారు. ఈ ఆర్థిక సాయంతో వైద్య చికిత్సలు పొంది త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు.



ట్రాఫిక్‌లో నిలిచిన వాహనాలు



రహదారిపై పారుతున్న వరద నీరు

కొండచరియ విరిగిపడి ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలో తుమ్మలబయలు, చింతల మధ్యలో బుధవారం కురిసిన వర్షానికి కొండచరియ విరిగి పడింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అది వాహనాల మీద పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విరిగి పడిన కొండచరియను రహదారిపై నుంచి తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



విరిగి పడిన కొండచరియ

భారీ వర్షానికి జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

పెద్దదోర్నాల మండల పరిధిలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి ఘాట్ రోడ్డులో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి వాగులు పొంగి ఘాట్ రోడ్డు వెంట ప్రవహించాయి. పొంగి పొర్లుతున్న వరద నీటిని దాటలేక ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం ఉదయం ఏడు గంటలు దాకా ప్రయాణికులంతా వారి వాహనాల్లోనే బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. ఎట్టకేలకు వర్షం తగ్గి రహదారిపై నీరు పారడం తగ్గడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. తిన్నగా తమ వాహనాలను వర్షపు నీటిలో నుంచే దాటుకుంటూ తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. కాగా ఎప్పుడు భారీ వర్షం కురిసినా ఈ ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

తెరపైకి విమానాశ్రయం

(మొదటిపేజీ తరువాయి)

టిడిపి ప్రభుత్వ హయాంలో దొనకొండ హెలీకాప్టర్ విడిభాగాలు, విమానయాన పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. అప్పట్లో మంత్రిగా పనిచేసిన శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో ఉక్రెయిన్ దేశానికి చెందిన ప్రతినిధులు దొనకొండలో పర్యటించారు. దొనకొండలో హెలీకాప్టర్ విడిభాగాలు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తర్వాత ఈ ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు.

ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణం

జిల్లాలో ఆక్వా కల్చర్, పొగాకు, అపరాలు వంటి వాణిజ్య పంటలు, గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి చెందుతోంది. జిల్లాకు చెందిన పలువురు వ్యాపారులు తరచూ విమాన ప్రయాణాలు చేస్తున్నారు జిల్లా వాసులు అనేక మంది ఇతర దేశాలలో స్థిరపడ్డారు. విదేశాలకు ప్రయాణం చేయాలన్నా, దేశంలోని ఇతర రాష్ట్రాలకు వెళ్ళాలన్నా రాష్ట్రంలోని గన్నవరం, విశాఖపట్టణం, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొత్తపట్నం మండలం ఆలూరు – అల్లూరు గ్రామాల మధ్య ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలం ఒంగోలు నగరానికి 7 కిలోమీటర్ల దూరం ఉండటం గమనార్హం. ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ చేయటంతో తూర్పు ప్రకాశం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

కేంద్ర ప్రకటనపై హర్షం

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇటీవల కేంద్ర సివిల్ ఏవియేషన్ బిల్లు సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో ప్రకటించటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

నేడు అధికారులతో సమీక్ష

ఒంగోలులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఎయిర్‌పోర్ట్‌కి భూముల సేకరణ, ఇతర మౌలిక సదుపాయాల సదుపాయాల కల్పనపై సమీక్షా సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పాల్గొననున్నారు.

విమానాశ్రయం కోసం స్థల పరిశీలన

కొత్తపట్నం: కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో విమానాశ్రయం కోసం కేటాయించిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు గ్రామాల్లో గతంలో వాన్‌పిక్ స్థలం నుంచి సుమారు 570 ఎకరాల భూమిని విమానాశ్రయం కోసం కేటాయించారు. అల్లూరు గ్రామంలో 1700 నుంచి 1800 సర్వే నంబర్లలో 450 ఎకరాలు, ఆలూరు గ్రామంలో 500 నుంచి 600 సర్వే నంబర్లలో 77 ఎకరాల భూమిని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భూములకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. ఈ భూముల్లో సుమారు 450 ఎకరాల ప్రభుత్వ భూమి, 80 ఎకరాల పట్టా భూములు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు జేసీకి వివరించారు. జేసీ వెంట ఒంగోలు ఆర్‌డిఒ సుబ్బారెడ్డి, కొత్తపట్నం తహశీల్దారు మధుసూదన్ రావు, డిప్యూటీ తహశీల్దారు అర్జున్ రెడ్డి, ఆర్ఐ వర కుమార్, మండల సర్వేయర్ సుధీర్ బాబు, విఆర్‌ఒలు ప్రవీణ్, సురేష్, సర్వేయర్లు ఉన్నారు.

వర్షాలు లేక .. సాగు సాగక..

(మొదటిపేజీ తరువాయి)

లోకి రావడంతో గ్రామాల్లో తాము చెప్పిన వ్యక్తికే ఫీల్డ్ అసిస్టెంట్ ఇవ్వాలని కొందరు, కాదు మేము చెప్పిన వ్యక్తికే ఇవ్వాలంటూ మరికొందరు పోటీ పడటంతో ఉపాధి పనులకు బ్రేక్ పడింది. దీంతో గ్రామాల్లో ఉపాధి పనుల ఊసే లేకుండా పోయింది.

గత్యంతరం లేక వలసబాట..

గ్రామాల్లో కూలీ పనులు దొరకకపోవడంలో బతుకుదెరువు కోసం వలసబాట పట్టాల్సి వస్తుందని మండల పరిధిలోని కొలుకుల గ్రామానికి చెందిన ఈశ్వరయ్య తెలిపాడు. 15 కుటుంబాల వారు కలిసి పల్నాడు ప్రాంతంలో పత్తి కోత కూలికి వెళ్తున్నట్లు తెలిపాడు. తమలాగే ప్రతిరోజే ఒక్కో గ్రామం నుంచి 10 నుంచి 50 కుటుంబాల వారు వలసలు పోతున్నట్లు వివరించారు. గతంలో తాము వలసలు వెళ్లేటప్పుడు తమ పిల్లల్ని చదివించుకునేందుకు ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసేదని ఆదే గ్రామానికి చెందిన శ్రీను తెలిపాడు. ప్రస్తుతం సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు చేయకపోవడంతో పిల్లల్ని చదువులు మానిపించి తమ వెంట తీసుకుపోతున్నామని ఆయన వాపోయాడు. ప్రభుత్వం మారినా వలస వెళ్లడం తప్పలేదని ఆయన తెలిపాడు.

ఎపికి రానున్న గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు

- ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న ఆంధ్రప్రదేశ్
- గ్రీన్ ఎనర్జీలో 5బిలియన్ల యుఎస్ డాలర్ల పెట్టుబడి
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుకూల వాతావరణం
- సౌర, పవన వనరులతో విద్యుత్తు ఉత్పత్తి



మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి - అద్దంకి

పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటనే 5 బిలియన్ల యూఎస్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ ఇన్వెస్టింగ్ సంస్థ బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ ప్రమోట్ చేసిన క్లీన్ ఎనర్జీ ప్లాట్ ఫారం ఎవ్రెన్ ముందుకొచ్చింది. బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ యాజమాన్య బృందం ఎపి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో సమా వేశం అయ్యారు. రాష్ట్రంలో దశలవారీగా 3500 మెగా వాట్ల సోలార్, 5500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎవ్రెన్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వీటిలో 3000 మెగావాట్ల ప్రాజెక్టులకు ఇప్పటికే రాష్ట్రంలో శంకుస్థాపన చేశారు. 2026 చివరి నాటికి ఆ ప్రాజెక్టులు ప్రారంభం అవుతా యని తెలిపారు. పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల ప్రణాళికలే కాకుండా, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్ తయారీ, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, ఈ – మొబిలిటీ, గ్రీన్ అమ్మోనియా వంటి వాటిలో రాష్ట్రంలో అదనపు అవకాశాలను ఎవ్రెన్ అన్వేషిస్తోంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టు బడిదారులకు అనువైన విధానాలను అమలుచేస్తోందని తెలిపారు. పెట్టుబడి దారులు, ప్రజలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సమయానుకూల అనుమతులతో పాటు పారదర్శకతను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు అను కూల వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. ఇంధన రంగంలో పెట్టుబడులను సాకారం చేయడం ద్వారా రాష్ట్రంలో నూతన అవకాశాలు, ఉద్యోగ కల్పన, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. సోలార్ పార్కులు, రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం ఈపాటికే చర్యలు తీసుకుంటోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఒక ట్రిలియన్ యుఎస్ డాలర్లతో ప్రపంచ వ్యాప్తంగా 2.40లక్షల మంది ఉద్యోగులతో ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ లీడర్‌గా ఉందని బ్రూక్ ఫీల్డ్ అధికారులు తెలిపారు. బ్రూక్‌ఫీల్డ్ రెన్యూవబుల్స్ పునరుత్పాదక ఇంధనాన్ని, ప్రపంచ ఇంధన పరివర్తన, వాతావరణ పరివర్తనకు సంబంధించిన కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లడానికి 100 బిలియన్ యూఎస్ డాలర్లతో ఐదు ఖండాల్లో విస్తరించి ఉన్న హైడ్రో, పవన, సౌర, స్టోరేజ్ విద్యుత్ పంపిణీలో 7వేల కంటే ఎక్కువ విద్యుత్ ఉత్పాదక సౌకర్యాల్లో 33వేల మెగావాట్లకు మించి ఉత్పాదక సామర్థ్యం కలిగి ఉందన్నారు. 2019లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసి, 1.8 జిడబ్ల్యు సౌర, పవన ప్రాజెక్టులను విజయవంతంగా అభివృద్ధి చేసిందని తెలిపారు. క్లీన్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్‌లను ముందుకు తీసుకువెళ్లేందుకు బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ మధ్య 51:49 శాతం హోల్డింగ్‌తో ఎవ్రెన్ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాల కల్పన, పన్ను సహకారం ద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పెట్టుబడులు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ పెట్టుబడి ప్రణాళికలు రాష్ట్రంలో ఇంధన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, ప్రపంచ ఇంధన పరివర్తనకు సహాయపడడంలో ఎవ్రెన్ నిబద్ధతను తెలియచేస్తుందని తెలిపారు. క్లీన్ ఎనర్జీ పెట్టుబడులకు ఎపి ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుందని బ్రూక్‌ఫీల్డ్ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో సమావేశమైన వారిలో బ్రూక్ ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్లు నావల్ సైనీ, ముర్తాష్ మనీక్షణ, ఎవ్రెన్ సంస్థ ఎండీ రవి కుమార్‌రెడ్డి, సీఈఓ సుమన్ కుమార్, యాక్సిస్ సీఈఓ మురళి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డీవీవీ సత్య ప్రసాద్ ఉన్నారు.

బాధితులకు మంత్రి గొట్టిపాటి పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చక్రాయపాలెం గ్రామానికి చెందిన పిడతల నాగార్జున (32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గుమ్మడి శ్రీనివాసరావు (49), యద్దపల్లి వెంకటరత్నం (52), బొల్లా బసవమ్మ (53), పట్టణంలోని 14వ వార్డుకు చెందిన నాగూర్ భాషా రోడ్డు ప్రమాదంలో మరణించారు. భవానీ కూడలి వద్ద కొత్తగొర్ల పున్నారావు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండటంతో ఆయా కుటుంబాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. పున్నారావు ఆరోగ్య పరిస్థితి వాకబు చేసారు. చెరువు కొమ్ముపాలెంలో మల్లాది సుబ్బారావు కుమార్తె ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.



సుభాని వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫ్రెండ్స్

ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కర్లపాలెం

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ దినపత్రిక విలేఖరి సుభానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతు గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ సుభానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను బుధవారం అందజేసి పరామర్శించారు. అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పత్రికా విలేఖరిగా ఎందరో పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన సుభాని అనారోగ్యం బారిన పడటం బాధాకరమైన విషయం అన్నారు. తమ స్నేహితుల సహాయ సహకారాలతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకు అందించామని తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ తదితరులే ఆర్థిక సహాయం అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా అనారోగ్యం నుండి కోలుకుని ఇంటికి రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, బొగ్గవరపు శివ, యాశం రాజ రమేష్, బుర్ర వసంతరావు, ఒటికుండల లక్ష్మణరావు, బుర్ర సురేష్, బండి శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య, విస్సకోట శ్రీనివాసరావు, తన్నీరు గోపి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల్లో ఖాళీలు

ప్రజాశక్తి - వేమూరు

చుండూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి 55, 6వ తరగతిలో 12, 7వ తరగతిలో 7, 8వ తరగతిలో 4 సీట్లు ఖాళీ ఉనన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

నిజాంపట్నం : స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి 5 నుండి 8వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో మిగిలిన సీట్లకు అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ నెల 26లోపు పాఠశాలలో లేదా 85000 66430కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

అన్నా క్యాంటీన్‌కు అర్చకుడి విరాళం



ఎంఎల్ఎ ఏలూరితో అర్చకుడు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పేద ప్రజల కడుపు నింపటానికి టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ల నిర్వహణకు తన వంతు కృషిగా ఓ అర్చకుడు తనకొచ్చే పెన్షన్లో కొద్ది మొత్తాన్ని ప్రతినెల విరాళంగా అందజేస్తున్నాడు. గ్రామంలోని శివాలయ అర్చకుడు నార్నెపాటి సాంబశివ రావుకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు చొరవతో పెన్షన్ మంజూరైంది. టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి అన్నా క్యాంటీన్ల నిర్వహణకు ముందుకు రావడంతో తన వంతు కృషిగా ప్రతినెల రూ.1116 అందజేయనున్నట్లు అర్చకులు సాంబశివ రావు తెలిపారు. గత 25ఏళ్లుగా కార్తిక మాసంలో గ్రామంలోని శివాలయం నందు 3వేల మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఎంఎల్ఎ ఏలూరిని కలిసిన దగ్గుబాడు సర్పంచి ఠాగూర్

ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన దగ్గుబాడు సర్పంచి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని దగ్గుబాడు పంచాయతీ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ ఎంఎల్ఎ ఏలూరి సాంబశివ రావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరి క్యాంపు కార్యాలయంలో కలిసిన ఠాగూర్ దగ్గుబాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఎంఎల్ఎ సాంబశివరావును కోరినట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న న్యాయవాది సత్యన్నారాయణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని వంకాయలపాడులో సత్యవేణి గార్డెన్స్ ఆవరణలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. వలేటి సత్యవేణి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని న్యాయవాది రావి సత్యనారాయణ, డాక్టర్ చెన్నకేశవాచార్యులు, కుక్కపల్లి వేదుకొండలు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయుర్వేద వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసిన శిబిరం నిర్వాహకులు రామారావును అభినందించారు. ఆయుర్వేద వైద్యం వాడకం పెరగవలసిన అవసరాన్ని ప్రజల్లో అవగాహన కల్పించవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. 450మందికి పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు మురళీకృష్ణ, విష్ణు ప్రియ, ఎస్‌బివి చైతన్య, విద్యాసాగర్, సయ్యద్ నజీబ్ ఉల, శరవాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి డివి లలిత కుమారి

ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది శ్రద్ధ వహించాలని ఎంపిపి డివి లలిత కుమారి సూచించారు. స్థానిక పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్‌గా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పులు కారణంగా ప్రజల్లో విష జ్వరాలు సంక్రమిస్తున్నాయని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైతే వైద్య శిబిరాలు నిర్వహించి చికిత్స అందించాలన్నారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి టి ఉదయభాస్కరి, డాక్టర్ డిఎల్ పద్మజ, ఎం శ్రీనివాసరావు, వైద్యశాల సూపర్వైజర్లు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐలవరం సచివాలయంలో పరిశీలన



కార్యదర్శితో మాట్లాడుతున్న డిపిఓ రవికుమార్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరంలో నిర్మించిన సచివాలయంలో తక్షణమే కార్యకలాపాలు నిర్వహించాలని డిపిఓ వి రవికుమార్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో సచివాలయాలను ఆయన బుధవారం పరిశీలించారు. కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఈ సచివాలయాన్ని అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు దానిలో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించ కుండా తాళాలు వేసి ఉండటాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్, పిఒపిఆర్డి ఊహారాణి, భట్టిప్రోలు, ఐలవరం గ్రామ కార్యదర్శులు కోట శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాటల్లోనే.. చేతల్లో లేదు..



కాన్పు అయిన మహిళలు

- పిఎంఎంవివైకు బ్రేక్
- మూడేళ్లుగా అందని మాతృవందన యోజన సాయం
- గర్భిణులు, బాలింతల ఎదురు చూపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాత శిశు మరణాల రేటు తగ్గాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతత్వ వందన యోజన (పిఎంఎంవివై)కు బ్రేక్ పడింది. ఈ పథకం అమలు మాటల్లోనే .. చేతల్లో కనిపించడం లేదు. లబ్ధిదారులకు మూడేళ్లుగా నగదు అందడం లేదు. రిజిస్ట్రేషన్లు సైతం నిలిచాయి. ఇప్పటి వరకు వినియోగించే పిఎంఎంవివై పోర్టల్‌లో మార్పులు చేసి త్వరలో కొత్త యాప్ తీసుకు రాబోతున్నట్లు అధికారులు చెబుతున్నారు. అప్పటి వరకూ ఈ పథకం కింద ఆర్థిక సాయం అందే పరిస్థితి లేదు.

గర్భం దాల్చిన సమయంలో..

మహిళ గర్భం దాల్చిన సమయంలో పౌష్టికాహార లోపం ఉంటే ఆ ప్రభావం బిడ్డపై పడుతుంది. బిడ్డకు తొలి ఏడాదిలో పోషకాలు అందకపోతే ఎదుగుదలకు ముప్పు వాటిల్లుతుంది. దీన్ని దష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. తల్లీ బిడ్డ ఆరోగ్య భద్రతకు ప్రధానమంత్రి మాత వందన యోజన, జననీ సురక్ష యోజన (జెఎస్‌వై), ప్రధాన మంత్రి సురక్షిత మాతత్వ అభయాన్ (పిఎంఎస్ఎంఎ), జననీ సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా క్షేత్ర స్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. ఏ తల్లి జన్మనిస్తూ.. ఏ బిడ్డ జన్మిస్తూ. .చనిపోకూడదు..మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక దష్టి పెట్టండంటూ తరచూ పాలకులు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప పథకాల గురించి పట్టించుకోవడం లేదు.

మూడు విడతలుగా రూ.5 వేలు

తొలిసారి గర్భం దాల్చిన మహిళ ఆరోగ్య భద్రతకు రూ.5 వేలు అందించాలన్న సంకల్పంతో ప్రధాన మంత్రి మాత వందన యోజన ప్రవేశ పెట్టారు. గర్భిణి ఆరోగ్య కేంద్రం లేదా అంగన్ వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుంటే మొదటి త్రైమాసికంలో రూ. వెయ్యి, ఆరు నెలలు నిండాక పరిశీలన పూర్తయితే రూ.2 వేలు, బిడ్డ పుట్టి ఆరు వారాల టీకాలను సక్రమంగా వేయిస్తే రూ.2 వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేస్తారు. అంతేకాకుండా ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించుకుంటే మరో రూ. వెయ్యి అదనంగా ఇస్తారు. లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాక మూడు దపాలుగా దరఖాస్తు చేసుకోవాలి. కరోనా తర్వాత ఈ పథకం రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో నెలకు కనీసం రెండు వేల మంది వరకు గర్భిణులు నమోదు చేసుకుంటారు. ఈ లెక్కన సుమారు 72 వేల మందికి సాయం దక్కకుండా పోయింది. అందువల్ల మూడేళ్లుగా సకాలంలో నగదు అందలేదు. జిల్లాలో ఈ ఏడాది సుమారు 30 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. నగదు అందక పేదలైన మాతా, శిశువులకు సరైన పౌష్టికాహారం అందడం లేదు.

రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే అదనపు సాయం..

ప్రస్తుతం పిఎంఎంవివై పథకంలో మొదటి కాన్పునకు ఆర్థిక సాయం అందిస్తుఆన్నరు. రెండోసారి గర్భధారణకు ఈ పథకం వర్తించదు. ఇక కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చే యాప్ ద్వారా రెండో కాన్పులో ఆడపిల్ల పుడితే ఈ పథకం ద్వారా మరోసారి లబ్ధికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొత్త పోర్టల్లో మార్పులు, చేర్పులు చేస్తున్నట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. గతంలో గర్భిణుల నమోదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేసేవారు.

అంత మాటల్లోనే...


బొజ్జా రమాదేవి, గారపెంట



గర్భిణిగా ఉన్నప్పుడు అధికారులు చెప్పిన మాటలు నేడు చేతల్లో కనిపించలేదు. మూడు విడతలుగా రూ.5 వేలు వస్తాయని బ్యాంకు ఖాతా వివరాలు తీసుకున్నారు. కాన్పు అయినా రూపాయి వచ్చింది లేదు. వైద్యశాలలో ఖర్చులు, పౌష్టికాహారానికి అప్పులు చేయాల్సి వచ్చింది. ఇప్పటికైనా సొమ్ము ఇస్తే ఊరటగా ఉంటుంది.

అధికారులు స్పందించాలి

పి శ్రావణి, తమ్మడపల్లి



తొలి కాన్పు పూర్తయి, రెండో కాన్పునకు వచ్చినా. మొదటి కాన్పు నగదు నేటి వరకు అందలేదు. మూడు విడతలుగా రూ.5 వేలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకూ రాలేదు. ఆర్థిక స్థోమత లేని పేదలకు ఇలాంటి పథకాలు ఎంతో ప్రయోజనం. సకాలంలో సొమ్ము ఇవ్వకపోతే పథకాలున్నా ఫలితం ఉండదు. అధికారులు స్పందించాలి.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. వ్యవసాయ శాఖపై ప్రకాశం భవనంలో వ్యవసాయ శాఖపై సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సాగు, ప్రకతి వ్యవసాయ స్థితిగతులను, జిల్లా వనరుల కేంద్రం (డిఆర్‌సి) ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిత ప్రాధాన్యం ఇస్తుండటంతో క్షేత్రస్థాయి అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ-పంట రిజిస్ట్రేషన్లు, కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లు కూడా జరగరాదని ఆమె స్పష్టం చేశారు. రైతు సేవాకేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు సిబ్బంది అందిస్తున్న సేవలను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, మార్క్ఫెడ్ డిఎం హరికష్ణ, డిఆర్‌సి అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఎఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



డిప్యూటీ డిఇఒకు యుటిఎఫ్ నేతల వినతి

నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు జరగాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-మార్కాపురం : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెద్దారవీడు మండలంలో 'పని సర్దుబాటు' కోసం చేపట్టిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ జరుగుతోందని యుటిఎఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ కౌన్సిలింగ్ పద్ధతిని యుటిఎఫ్ బుధవారం బాయ్‌కాట్ చేసింది. పని సర్దుబాటు కౌన్సిలింగ్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించాలని డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల స్థానాల్లో భర్తీ చేసిన తరువాత మాత్రమే ఉన్నత పాఠశాలల్లో ఖాళీల భర్తీ చేయాలని యుటిఎఫ్ పెద్దారవీడు మండల అధ్యక్షుడు వై.పాపయ్య, ప్రధాన కార్యదర్శి డి.యల్లమందారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీరాములు కోరారు. ఈ మేరకు ఎంఇఒలు, మార్కాపురంలోని డిప్యూటి డిఇఒ చంద్రమౌళీశ్వర్‌కు సమస్యను వివరించారు. పెద్దారవీడు మండలంలో డిప్యూటేషన్‌పై కూడా వెళ్లలేని గ్రామాలు ఉన్నాయన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ సంఖ్య చూపడం లేదన్నారు. పోస్టులు కేటాయించలేదన్నారు. ఉర్దూ ఎస్‌జిటి పోస్టును తెలుగుగా చూపించి తెలుగు (ఎస్‌జిటి) పోస్టును రద్దు చేసినట్లు తెలిపారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అభ్యర్థను ఎంఇఒ ద్వారా గ్రీవెన్స్‌కు పంపించామన్నారు. విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సర్దుబాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆ రోడ్డులో ప్రయాణం నరకమే...!

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని మంగమ్మ కళాశాల ఎదురు బైపాస్ జంక్షన్ నుంచి కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ జంక్షన్ వరకూ ఉన్న సర్వీసు రోడ్డులో ప్రయాణం వాహనచోదకులకు నరకంగా మారింది. ఈరోడ్డులో ఎపి ట్రాన్స్‌కో శాఖ ఆధ్వర్యంలో 132 కెవి అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేపట్టారు. దాదాపు రెండేళ్ల కిందట ఈ పనులు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి అయ్యాయని చెప్పి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం చేసిన తరువాత కూడా కేబుల్ వర్కు పనులు చేపట్టడం గమనార్హం. కేబుల్ వర్కు కోసం మంగమ్మ కళాశాల ఎదురుగా బైపాస్ పక్కన ఉన్న సర్వీసు రోడ్డును ఆరువామాసాల కిందట తవ్వారు. కేబుల్ వర్కు పూర్తి అయ్యింది. మధ్యలో ఒక చోట అంతర్గత కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు గొయ్యి తీశారు. ఆగొయ్యిని పూడ్చకుండా అలాగే వదిలేశారు. కేబుల్ కనెక్షన్ కోసం రోడ్డును తవ్వేశారు. పనులు పూర్తి అయిన తరువాత ఆరోడ్డును పూర్వపు పరిస్థితికి తీసుకు రావాల్సిన బాధ్యత ట్రాన్స్‌కో అధికారులపై ఉంది. వారు కేబుల్ వర్కు పూర్తి అయినా కేబుల్ వర్కు కోసం తవ్విన గుంతలను పూడ్చలేదు. మంగమ్మ కశాళాల జంక్షన్ ఎదురు సర్వీసు రోడ్డు మొదలు చంద్రయ్య నగర్ ప్రారంభం వరకూ రోడ్డు గుంతలు మయంగా ఉంది. నిత్యం ఈ రోడ్డులో అనేక వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. నగరంలోకి వచ్చే ఆర్‌టిసి బస్సులు, ఇతర వాహనాలు అన్నీ ఈ సర్వీసు రోడ్డులోనుంచే నగరంలోకి ప్రవేశించాలి. రోడ్డు గుంతలు, గుంతలుగా ఉండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే గుంతల్లో నీరు చేరి రోడ్డు ఏదో...?గుంత ఏదో...! అర్థం కాక వాహనాలు నడిపే వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పనులు పూర్తి అయినప్పటికీ త్వవిన రోడ్డును బాగు చేయకుండా వదలేయడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి.



సర్వీస్ రోడ్డులో ప్రమాద భరితంగా ఉన్న గుంత



గుంతల మయంగా మారిన సర్వీస్ రోడ్డు



క్రికెట్ కిట్లు అందజేస్తున్న కందుల రామిరెడ్డి

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాలలో క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో పిసిఎల్-ప్రకాశం క్రికెట్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి 32 టీములు పాల్గొన్నాయి. పోటీల్లో పాల్గొన్న టీమ్‌లకు క్రికెట్ కిట్‌లను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లోనూ ఆసక్తిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, టిడిపి మార్కాపురం, తర్లుపాడు మండలాల అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త మాలపాటి వెంకటరెడ్డి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సాయికుమార్, బిజెపి నియోజవర్గ కన్వీనర్ పి.వి.కష్ణారావు, జనసేన జిల్లా సెక్రటరీ సయ్యద్ సాధిక్, 33వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు బొగ్గు శేఖర్‌రెడ్డి, రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి, యువ పారిశ్రామికవేత్తలు వెన్నా నరేందర్‌రెడ్డి, సూరా కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగర్ కాలువలో స్వచ్ఛందంగా పూడిక తీత

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో సాగర్ జలాలు చేరుకున్నాయి. కాలువలులో పూడిక ఎక్కువగా చేరడంతో జలాలు చివర భూములకు చేరుకోవడం లేదు. ఆ కారణంగా ఆరుతడి పంటలు వేసిన రైతులకు పంటలు ఎండిపోతున్న దశకు వచ్చాయి. గోవాడ, చినకొత్తపల్లి, శ్రీనివాసనగర్, సాధు నగర్‌తో పాటు బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామా నికి చెందిన రైతులు 500 మందికిపైగా తమకు తోచిన విధంగా విరాళాలు సేకరించి సాగర్ గోవాడ మేజర్ కాలువ నుండి వెంపరాల మైనర్ కాలు వరకు దాదాపు 5 కిలోమీటర్ల మేర రూ.2లక్షల వ్యయంతో రైతులే స్వచ్ఛం దంగా ప్రోక్లైన్లను ఏర్పాటు చేసుకుని కాలువలోని పూడిక తీత పనులు చేయిస్తున్నారు. ఎన్ఎస్పి అధికారులకు రైతు ల బాధను వెలిబుచ్చగా నిధులు లేవనే సమాధానం చెప్పా రని రైతు నరిశటి వీరాంజనేయులు తెలిపారు. ఈ గ్రామా ల్లో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న, మిరప, కూరగా యలు సాగు చేసి ఎక్కువగా పండిస్తున్నారు. పంటలను కాపాడు కోవడానికి సాగర్ జలాల కోసం రైతు కాలువలపై యుద్ధం చేస్తున్నారు. అడవిపాలెం వద్దన్న జలాలు మండ లాలకు చేరుతాయి. అక్కడ నీరు కూడా తక్కువగా వస్తు న్నాయి. రైతులు పంటలు కాపాడుకోవ డానికి ప్రస్తుత పరి స్థితి సాగర జలాల ద్వారానేనని రైతులు చెబుతున్నారు.




కాలువలో ప్రోక్లైన్‌తో పూడిక తీయించుకుంటున్న రైతులు

గత ప్రభుత్వం నిర్వాహకంతో రైతుల ఇబ్బందులు

ఐదేళ్లుగా సాగరు కాలువ జోలికి గత వైసిపి ప్రభుత్వం వెళ్లలేదు. వైసిపి ప్రభుత్వం నిర్వాహకంతో సాగరు కాలువలు పూడిక అధికమైంది. సాగరు కాలువల జోలికి ప్రభుత్వం పోకపోవడంతో కాలువల్లో పూడిక వల్ల నీళ్ల మందకోడిగా ముందుకు సాగుతున్నాయి. గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని సోమేపల్లి రాము అనే రైతు తెలి పారు. ఈ ఏడాది సాగరు నిండు కుండల చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ జలాల ద్వారా ఈ ప్రాంతంలో మాగాణి సాగు చేయవచ్చనే ఆలోచనతో ఉన్నారు.

సాగర్ జలాలతో ఆరుతడి పంటల సాగు

సాగరు జలాలతో మండలంలోని అనేక గ్రామాల్లో ఆరుతడి పంటలకు పుష్కలంగా చివర భూములు వరకు అందితే రైతులు తాము వేసిన పంటలను కాపాడు కోగలుగుతామని తెలిపారు. గత ఐదేళ్ల నుండి కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రైతుల చివర భూములకు సాగునీరు అందక రైతు పంటను కాపాడుకోవడానికి ఆయిల్ ఇంజన్లు, విద్యుత్తు మోటార్ల సహాయం తీసుకోవడం ద్వారా ఆర్థిక పెట్టుబడి అధికమవుతుందని తెలిపారు. ప్రభుత్వం సాగర్ జలాలను చివర భూముల వరకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని నరిశెట్టి వీరాంజనేయులు అనే రైతు కోరారు. ప్రభుత్వం వద్ద సాగర కాలువల మరమ్మతులకు నిధులు లేవని అధికారులు చెప్పడంతో చేసేదేమీ లేక రైతులంతా ఐక్యంగా ఏర్పడి గోవాడ మేజర్ నుండి వెంపరాల మైనర్ కాలువల వరకు నగదు సేకరించి కాలువ పూడికతీత పనులు చేస్తున్నామన్నారు. పెట్టుబడులకు డబ్బులు అధికమవడం, దిగుబడి నామమాత్రంగా ఉండడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలు అధికంగా అందించి ఆదుకోవాలని కోరారు.



హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం 'మీకు తెలుసా ఐఈసి హెచ్ఐవి, ఎయిడ్స్'పై బుధవారం స్థానిక భవిష్య హై స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీఆర్పి గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించారు. 'మీకు తెలుసా?' అన్న నినాదంతో కలెక్టర్ చేతుల మీదుగా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే హెచ్ఐవి గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా చర్చించాలని తెలిపారు. బార్బర్ షాపులో ట్రిమింగ్, ట్యాటులు, పచ్చ బొట్లు, మాదక ద్రవ్యాల ద్వారా హెచ్ఐవి వస్తుందని తెలిపారు. స్థానిక లింక్ వర్కర్ అంజలి దేవి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని చెప్పారు. హెచ్ఐవి, ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి, 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలిపారు. విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. తరువాత వేలమూరిపాడు గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఆర్‌టి కౌన్సిలర్ రమేష్, వెంకటేష్, భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు పాల్గొన్నారు.




బ్యాగులు, ప్లేట్స్, గ్లాసులు అందజేస్తున్న దాతలు

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

దాతలు ఇచ్చిన సహాయ సహకారం అందుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని అంగన్‌వాడి సూపర్వైజర్ ఇందిరమ్మ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఎర్రకోటి స్వాములు, ఆదిలక్ష్మి దంపతులు, వారి కుమారుడు గోపాలకృష్ణ పూజిత దంపతులు గోపాలపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలలకు బ్యాగ్స్, పలకలు, స్కెచ్‌లు, వాటర్ బాటిల్స్, కుర్చీలు, వంట పాత్రలు, గిన్నెలు తదితర వస్తువులను సూపర్వైజర్ ఇందిరమ్మ అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఈసిహెచ్ అచ్చమ్మ, రమణ కుమారి పాల్గొన్నారు.



విచారణ నిర్వహిస్తున్న ఇఒఆర్‌డి ఆర్ రమేష్‌బాబు

నిధుల అవకతవకలపై విచారణ వాయిదా

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు గ్రామ పంచాయతీ సర్పంచి కుటుంబ సభ్యులతో కొంత మంది కార్యదర్శులు కలిపి రూ.కోటి నిధుల అవకతవకలకు పాల్పడ్డారనే ఫిర్యాదులు కలెక్టర్, డిపిఒలకు అందాయి. వారి ఆదేశాలతో స్థానిక పంచాయతీలో ఇఒఆర్డి ఆర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం విచారణ చేశారు. రెగ్యులర్ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం, ఇన్చార్జి కార్యదర్శికి రికార్డులు అప్పగించకపోవడంతో విచారణ వాయిదా వేసినట్లు రమేష్ బాబు తెలిపారు. పంచాయతీలో గత కొంత కాలంగా పాలకవర్గంలో వచ్చిన విభేదాలతో రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో సర్పంచ్‌కి వ్యతిరేకంగా ఉన్న కొంత మంది పాలక వర్గ సభ్యులు గత నెలలో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. పంచాయతీలో 2001 నుండి ఇప్పటి వరకు రూ.కోటికిపైగా నిధులు అవక తవకలకు పాల్పడ్డారని పిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని తెలిపారు. గ్రామంలో మురుగు కాల్వలు తీసే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. పారిశుధ్య పనులకు నిధులు లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉందని తెలిపారు. సిబ్బంది వేతనాలు సకాలంలో ఇవ్వలేని పరిస్థితి ఉందని తెలిపారు. వీటిపై విచారణ చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్, డిపిఒ ఆదేశాలతో ఈఒఆర్డి ఆర్ రమేష్ బాబు విచారణ ప్రారంభించారు. గతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసరావు సెలవుపై వెళ్లడంతో ఇన్చార్జి కార్యదర్శిగా కొర్రపాటి రామ్మోహనరావు వచ్చారు. ఇన్చార్జి కార్యదర్శికి రికార్డులు అందుబాటులో లేకపోవడంతో విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు.

వైభవంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గొల్లపాలెంలో పోలేరమ్మ తల్లికి జాతర బుధవారం నిర్వహించారు. గ్రామంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొటేళ్లు, ప్రభలతో గ్రామోత్సవం నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవతకు మొక్కులు చెల్లించారు.

ఎస్‌సి వర్గీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర

ప్రజాశక్తి - చీరాల

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తు మాలల రిజర్వేషన్ పోరాట సమితి, మాలల ఐక్య వేదిక నాయకులు బంద్ నిర్వహించారు. నల్ల బ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, దుకాణాలు స్వచ్ఛందంగా మూశారు. స్థానిక ముక్కోనపు పార్క్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఆర్టీసీ బస్సులను డిపోల నుండి బయటకు రాకుండా అడ్డుకున్నారు. గడియార స్థంభం సెంటర్లో మానవ హారం నిర్వహించారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రాధ్యక్షులు మాచవరపు జూలియన్, సమత సైనిక దళ్ అధ్యక్షులు కంచర్ల చిట్టిబాబు, దేవరపల్లి బాబూరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ మార్పు గ్రేగోరి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, పులిపాటి బాబురావు, గొట్టిపాటి ఎబినేజరు, పైడి రాజేష్, యాతం మేరిబాబు, విజయ్ కుమార్, వాసిమళ్ళ వాసు, కాగిత కిషోర్, శివాజీ, పేతురుబాబు, సుధాకర్ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు మార్గం సుగమం చేస్తూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు నిరసనగా మాల మహానాడు, అంబేద్కర్ ఇండియన్ మిషన్, సమతా సైనిక దళ్, అంబేద్కర్ యూత్, ఎస్సి, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి నాయకుల అధ్వర్యంలో మార్టూరులో నిర్వహించారు. భారత బంద్ ప్రశాంతంగా చేశారు. స్థానిక రాంనగర్ - నేతాజీనగర్ బొమ్మల సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ర్యాలీగా స్టేట్ బ్యాంకు సెంటర్‌కు చేరుకొని నిరసన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అర్బన్ సీఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. అనంతరం తహశీల్దారు ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొల్లాపల్లి బెన్నిబాబు, మైల నాగేశ్వరరావు, గొట్టిపాటి పవన్, గోపతోటి శ్రీను, నూకతోటి సామ్యూల్, గొట్టిపాటి రవి, గోపతోటి మహేష్, ఆర్ విజయ్, కులాస్ గాంధీ, రాకేష్, భాస్కర్ పాల్గొన్నారు.



చీరాల గడియార స్థంభం సెంటర్లో మానవహారం

సంతమాగులూరు : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాంతారావు తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షులు తోడేటి కోటేశ్వరరావు, అల్లడి రవికుమార్, తొట్టెంపూడి రామ్, టి రాజేష్, అల్లడి చిన్న పాల్గొన్నారు .

పంగులూరు : దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్‌లో భాగంగా బుధవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం చేశారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పాత తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బొల్లా చెన్నయ్య, నరేంద్ర పాల్గొన్నారు.

అద్దంకి : మాల మహానాడు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు. మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచేలా వ్యవహరిస్తు వర్గీకరణకు మద్దతు ఇస్తున్న పార్టీలు, వర్గీకరణ ప్రయత్నాలు చేస్తే ఎస్సి, ఎస్టీల ఆగ్రహాన్ని చవి చూస్తారని అన్నారు. కార్యక్రమంలో యర్రమోతు నాగేశ్వరరావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు, రిటైర్డ్ ఆఫీసర్ ఎస్‌బిఐ కంకణాల శ్రీకృష్ణ, పులి వికాస్, నల్లగుండ్ల శ్రీనివాసరావు, నల్లమల రామాంజనేయులు, ముంతా గురవయ్య, చింత హరికృష్ణ, ఎర్రమోతు నాగయ్య, రావూరి సుందరబాబు, ప్రసన్నకుమార్ (బన్ను), స్వర్ణ వంశీకృష్ణ (సోనీ), జ్యోతి రోశయ్య, సురేంద్ర నారాయణ, బత్తుల చందు, చంటి అశోక్, కోటేశ్వరరావు, కలవకూరి భానుప్రకాష్, అంకమ్మరావు, హనుమంతరావు, రాజు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు గోగుల కోటేశ్వరరావు, బేతాళ పూర్ణచంద్రరావు, ముత్యాల రాజు, ఎన్ఎస్‌పి పాల్గొన్నారు.

రేపల్లె : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా అంబేద్కర్, దళిత, యువజన సంఘాల నాయకులు, మాల మహానాడు నాయకులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక తాలూకా కార్యాలయం ఎదురు ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. బందు ప్రభావం పెద్దగా కనిపించలేదు. వ్యాపార, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు యధావిధిగా పనిచేశాయి. బస్టాండ్ మెయిన్ సెంటర్లో దుకాణాలు తెరిచి వ్యాపారాలు చేసుకున్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి దళిత సంఘాలు, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

చెరుకుపల్లి : ఎస్సీ వర్గీకరణకు నిరసనగా చేపట్టిన భారత్ బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మాల సంఘ నాయకుల ఆధ్వర్యంలో దుకాణాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు ఆఫీసులు, ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయించారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతులు ప్రారంభించిన తరువాత నాయకులు వెళ్లి మూసి వేయించారు. స్థానిక ఐలాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. చెరుకుపల్లి, గుల్లపల్లిలో సంఘ నాయకులు వ్యాపార సంస్థలను మూసి వేయించారు.

భట్టిప్రోలు : రాజ్యాంగ పరిరక్షణ కమిటీ, జెఎసి ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పోస్ట్ ఆఫీస్, పంచాయతీ, వ్యాపార సంస్థలు, విద్య సంస్థలు, బ్యాంక్ సంస్థలో, హొటళ్లు, సినిమా హాలు మూసివేరశారు. జడ రవీంద్రబాబు మాట్లాడారు. కార్యక్రమంలో దారా చెన్నయ్య, పప్పల అరుణ శాస్త్రి, దావులూరి నాగమల్లేశ్వరరావు, కనపర్తి కోటేశ్వరరావు, సత్యానంద, వినోదు, నీలా రమేష్ బాబు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

పిట్టువారిపాలెంలో ఫ్లెక్సీల రగడ

• టిడిపి కార్యకర్తలపై కత్తి, రాడ్లతో వైసిపి వర్గీయుల దాడి • టిడిపి ఫ్లెక్సీలు చింపి, ఆటోను అడ్డగించి హత్యాయత్నం • బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు



వైసిపి వర్గీయులు కత్తిరించిన టిడిపి ఫ్లెక్సీ

ప్రకాశక్తి - చీరాల

మండలంలోని పిట్టువారిపాలెంలో ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య పుట్టినరోజు సందర్భంగా టిడిపి కార్యకర్తలు కట్టిన ఫ్లెక్సీలను వైసీపీ వర్గీయులు కత్తిరించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ, దాడులకు దారితీసింది. ఘటనలో వైసీపీ వర్గీయులు కత్తి, ఇనుప రాడ్లతో దాడికి పాల్పడ్డట్లు టిడిపి నేతలు ఆరోపించారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ టిడిపి కార్యకర్తలు చీరాల ఏరియా వైద్యశాల్లో చికిత్స పొందుతున్నారు. టిడిపి గ్రామ కార్యదర్శి పిట్టు బాలకృష్ణ, గ్రామపెద్ద వెంకటేశ్వర్లుతో పాటు సీనియర్ నాయకులు పిట్టు రాంబాబు మరికొందరు కలసి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని కొద్దిరోజుల క్రితం వైసీపీ నాయకులు పిట్టు పోలయ్య మరికొందరు కలిసి చించివేశారు. ఇరువర్గాల మధ్య కొద్దిరోజుల వివాదం జరుగుతూనే ఉంది. తాము ఫ్లెక్సీ చించామని టిడిపి నేతలు చేస్తున్న ప్రచారంపై అగ్రహించిన వైసీపీ వర్గీయలు పిట్టు పోలయ్య, మరికొందరు ఉద్యేశ పూర్వకంగా కాపుకాసి కత్తి, ఇనుప రాడ్లు తిప్పుతూ ఆటోలో ప్రయాణిస్తున్న టిడిపి కార్యదర్శి పిట్టు బాలకృష్ణను ఆపి గొడవకు దిగి బుధవారం ఘర్షణ పడ్డారు. విషయం గమనించిన బాలకృష్ణ బంధువులు అడ్డు వచ్చేసరికి కత్తితో పిట్టు వెంకటేశ్వర్లుపై దాడి చేశారని తెలిపారు. సుమారు 10 మందికిపైగా తమను చుట్టు ముట్టి రాడ్లు, గొడ్డలి, కర్రలతో దాడి చేశారని అన్నారు. దాడిలో పిట్టు రాంబాబు, పిట్టు రూతుమ్మ, బాలకృష్ణకు గాయాలు అయ్యాయి. పిట్టు వేంకటేశ్వర్లుకు కత్తి బలంగా తలపై తగలటంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు బాధితుల నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో పిట్టువారిపాలేం గ్రామంలో టిడిపి, వైసీపీ మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాక గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు

పిట్టువారిపాలెంలో వైసీపీ వర్గీల చేతిలో దాడికి గురై వైద్యశాల్లో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్తలు పిట్టు బాలకృష్ణ, రుతుమ్మ, రాంబాబును ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య సూచనలతో టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్, టిడిపి మండల అధ్యక్షులు పురుషోత్తం తోపాటు పలువురు నాయకులు పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడద్దని తెలుగుదేశం అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



తీవ్రంగా గాయపడిన పిట్టు రాంబాబు, పిట్టు వేంకటేశ్వర్లు, పిట్టు బాలకృష్ణ

కడప ఘటనపై మంత్రి గొట్టిపాటి సీరియస్

ప్రజాశక్తి - అద్దంకి

కడపలో విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి చెందడంపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస విద్యుత్ ప్రమాదాలపై సీఎండీలతో సచివాలయంలో అత్యవసర సమీక్ష బుధవారం నిర్వహించారు. కడప ఘటనపై పూర్తి సమాచారాన్ని వివరించాలని కోరారు. ఘటనకు స్థానిక కేబులు ఆపరేటర్ కారణమని అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ వైర్ లాగడానికి ప్రయత్నించిన తరుణంలో విద్యుత్ తీగ కిందపడినట్లు వివరించారు. కేబుల్ ఆపరేటర్ ముందస్తు సమాచారం అందించి ఉంటే ప్రమాదం తప్పేదన్నారు. తీగ తెగిపడిన సమయంలో దురదృష్టవశాత్తు పిల్లలు అదే దారి వెంబడి రావడంతో ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. తీగలు వేలాడుతున్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి వాటికి మరమత్తులు చేయాలని చెప్పారు. కడప ఘటన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



సమావేశంలో ఎంఇఒ సుధాకర్

బోధనా పరికరాలపై శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

'టీచ్ టూల్' ప్రోగ్రాంకు సంబందించి ఒక రోజు ఒరియంటేషన్ ఎంఇఒ కార్యాలయం నందు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ సుధాకర్ మాట్లాడుతూ నేటి నుండి కేటాయించిన ఉపాధ్యాయుల తరగతి అబ్సర్వేషన్ వారానికి రెండు చొప్పున నెలకు 8పూర్తి చేయాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఈ ప్రోగ్రాంకు సహకరించాలని కోరారు. ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉంటే మాస్టర్ ట్రైనీలైన హెచ్‌ఎం నాగేశ్వరావు, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, ధనలక్ష్మి సలహాలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ గంగాధరరావు, 28 మంది పరిశీలకులు పాల్గొన్నారు.

ఘర్షణకు పార్టీలకు సంబంధం లేదు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని పిట్టువారిపాలెంలో జరిగిన ఘర్షణకు పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని డిఎస్‌పి జగదీష్ నాయక్ తెలిపారు. ఒకరి స్థలంలో మరొకరి ట్రాక్టర్ వెళ్ళిందనే ఆ విషయంపై మాత్రమే ఇరు వర్గాల మధ్య గొడవ జరిగిందని తెలిపారు. ఈ నెల 20న రాత్రి సమయంలో ఆ గ్రామానికి చెందిన పిట్టు పోలయ్య అనే వ్యక్తి తన ట్రాక్టర్‌తో ఆ గ్రామంలో పిట్టు బాలకృష్ణ బంధువు గృహప్రవేశంకు తన ట్రాక్టర్‌తో నీళ్లు తోలుచున్న సందర్భంలో అదే గ్రామానికి చెందిన పిట్టు బాలకృష్ణ స్థలంలో గుండా ఆ ట్రాక్టర్ వెళ్ళుట వలన తలెత్తిన వివాదాన్ని గ్రామస్తులు, పెద్దలు జోక్యం చేసుకొని సర్దుబాటు చేశారని తెలిపారు. గురువారం ఉదయం నిన్నటి ఘటన దృష్టిలో పెట్టుకొని ఇరు వర్గాల్లోని ఆడవారు ఒకరిని ఒకరు ధూపించుకోవడంతో మొదలైన వివాదం ఇరు వర్గాల ఘర్షణకు దారి తీసిందని తెలిపారు. ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన కొంత మందికి స్వల్పంగా గాయపడినట్లు తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్ నందు, గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఇరు పక్షాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కేసులు దర్యాప్తు అనంతరం నేరస్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గొడవ కేవలం పిట్టు పోలయ్య ట్రాక్టర్ పిట్టు బాలకృష్ణ స్థలం గుండా వెళ్ళిందనే విషయంలో ఏర్పడిన వివాదం కారణంగా జరిగినట్లు తెలిపారు.



డీఎస్పీ జగదీష్ నాయక్

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - చీరాల

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో సచివాలయం ఉద్యోగి మృతి చెందిన సంఘటన పట్టణంలోని స్వర్ణ గేటు సమీపంలో బుధవారం జరిగింది. కొత్తపాలెంలో నివాసం ఉంటున్న నాగార్జునరెడ్డి (31) అనే యువకుడు కారంచేడు మండలం తిమ్మిర్తిపాడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నాడు. విధులకు హాజరయ్యేందుకు వెళుతుండగా ఇంకోలు నుండి ఎదురుగా వస్తున్న కారు నాగార్జునరెడ్డి బైకును ఢీ కొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైదశాలకు తరలించారు. మృతుడికి భార్య శ్రావణి, ఇద్దరు పిల్లలు ప్రణవి, సాయి సురక్ష ఉన్నారు. నాలుగేళ్ల క్రితం నాగార్జునరెడ్డికి వివాహం జరిగింది. దీంతో ఇద్దరు చిన్న పిల్లలు ఉండడంతో కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం రోధిస్తున్న తీరు చూపులను కలిచివేసింది.



నాగార్జునరెడ్డి (31)



రోధిస్తున్న మృతుడి భార్య శ్రావణి

తెలుగుదేశం జెండా దిమ్మె ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని 8వ వార్డులో తెలుగుదేశం జండా దిమ్మను శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు, ఫరీద్ మస్తాన్, కాలేషా, మస్తాన్ వలీ, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ నరేంద్రవర్మ



మానవహారంగా నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - చీరాల

కోల్‌కత్తాలో వైద్యురాలపై అత్యాచారం, హత్య కేసులో దొషులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొస్తున్నప్పటికి అవి సరైన పద్దతిలో అమలు కాకపోవడంతో దేశంలో స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చట్టాలను ప్రభుత్వాలు మాత్రమే అమలు చేయాలనుకోకుండా ప్రతి ఇంట్లో తల్లి, దండ్రులు యువకులను పద్ధతిగా పెంచడంతో చట్టాల అవసరం ఉండదన్నారు. ప్రాణాలను పోసే డాక్టర్లకే రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు ఏ విధంగా రక్షణ ఉంటుందో అర్థం కావడం లేదన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పి నాగాంజనేయులు

సిఆర్‌జెడ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న సిఆర్‌జెడ్ చట్టాన్ని వెనక్కు తీసుకునేవరకు మత్స్య కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఎపి మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగాంజనేయులు కోరారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్లో మత్స్య కార్మికుల నాయకులతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సముద్ర తీర వెంబడి 500మీటర్ల వరకు ఉన్న భూమిలో మత్స్య కార్మికులు జీవనోపాధి కోసం మడ అడవుల పెంపకం, రొయ్యల, చేపల చెరువులను ఏర్పాటు చేసుకుని బతుకు సాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ పేరుతో కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ 50 మీటర్లకు కుదించి మత్స్య కార్మికుల జీవనోపాధికి విఘాతం కల్గిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సముద్ర తీరంలో మడ అడవులు తరిగిపోవడం వల్ల తుఫాన్ల సమయంలో తీవ్ర గాలులకు తీరప్రాంత గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నూతన విధానంతో మరింత ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. సమావేశంలో ఎపి చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు జి మల్లేశ్వరమ్మ, రజక వృత్తిదారుల సంఘ నాయకులు కె సుబ్బారావు, మత్స్య కార్మిక నాయకులు విశ్వనాథ్, పల్లి వీర రాఘవయ్య, కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, కర్రి వెంకటేశ్వరరావు, మత్స్య మహిళ పొదుపు సంఘం సొసైటీ అధ్యక్షురాలు శివనాగేశ్వరి, చిప్పల వీర రాఘవయ్య, క్షౌర వృత్తి దారుల సంఘం నాయకులు కొడాలి సాంబశివరావు పాల్గొన్నారు.

నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలని, ప్రధాన సమస్యగా ఉన్న మంచినీటి సరఫరాలో లోపాలను సరిదిద్దాలని, పారిశుధ్యం సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికై చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆపార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసరావు అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఐ నగర సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ నగరంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో మంచినీరు ఉన్నప్పటికీ పంపిణీలో లోపం వల్ల ప్రతి రోజూ ఏదో ఒకచోట సమస్య తలెత్తుతుందన్నారు. ఈసమస్యను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దోమల నివారణలో నగర పాలక సంస్థ అధికారులు వైఫల్యం చెందారని విమర్శించారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కాలువ ఆధునీకరణ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్

రిమ్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి కొరతను తీర్చాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. నగరంలో బైపాస్ పడమర, బాలాజీనగర్, రాజీవ్ గృహకల్ప వద్ద శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. శివారు కాలనీలలో రోడ్లు, సైడు కాలువలు నిర్మించాలన్నారు. నగరంలో కుక్కల బెడద నివారించాలని, ఆవులు రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో పార్కులు అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. అగ్రహారం రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. నగరంలో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటీ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. 2వ ఆర్‌టిసి డిపో ఏర్పాటు చేయాలని, ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. నగర సమగ్రాభివృద్ధి కోసం నిధులు తేవాలని, నిధుల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సాధించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. నగర సమగ్రాభివృద్ధి అంశాలను స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ , కమిషనర్‌ను కలిసి వినతిపత్రాలు ఇవ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ సంఘం గౌరవాధ్యక్షుడు ఎవి. పుల్లారావు, రాజీవ్ గృహకల్ప అభివృద్ధి కమిటీ నాయకుడు పెంట్యాల హనుమంతరావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, టి.భక్తసింగ్ రాజు, పౌర సమాజం కన్వీనర్ జి.నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు,సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేవతా శ్రీరాములు, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నే వెంకట సుబ్బయ్య, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల ముసలారెడ్డి, డి.అంజిరెడ్డి, జి.ఉదయబాస్కర్, బి. కోటేశ్వరరావు, ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, సిపిఎం నగర నాయకులు ఎస్‌డి.హుస్సేన్, బివి.రావు, కె.బాలచంద్రం, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు రాగానే శిక్షణ ప్రారంభిస్తాం

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-యగ్రొండపాలెం : 'యువతకు నైపుణ్య శిక్షణ లేదా..?' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ఈనెల 20న ఒకథనం ప్రచురితమైంది. ఆకథనానికి జిల్లా నైపుణ్యాధికారి జె. రవితేజ యాదవ్ స్పందించారు. కరోనా కారణంగా యర్రగొండపాలెం వైటిసిలో కొంతకాలం శిక్షణా కార్యక్రమాలను నిలిపివేసినట్లు తెలిపారు. అనంతరం అభి టెక్నిలజిస్ అనే సంస్థకు అసిస్టెంట్ ఫ్యాషన్ డిజైనర్ వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. వారు పనులు ప్రారంభించకపోవడంతో వర్క్ ఆర్డర్ నిలిపి వేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అనుమతులను బట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

సంక్షేమ ఫలాలు గిరిజనులకు అందాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అభివద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన గిరిజనులందరికీ పూర్తి స్థాయిలో దక్కేలా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పివిటిజి గిరిజనుల అభివద్ధి కోసం 'ప్రధానమంత్రి జన్మన్ యోజన' లో భాగంగా సెప్టెంబర్ మొదటి వారంలో దేశవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ప్రత్యేక మెగా ఈవెంట్‌ను ప్రభుత్వం నిర్వహించనుంది. వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందులో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి గిరిజన మంత్రిత్వశాఖ అధికారులు ఆయా జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఐటిడిఎ ఎపిఒ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పివిటిజిల జీవన స్థితిగతులు మార్చేలా ఆయా పథకాలను వాస్తవ స్ఫూర్తితో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులకు పక్కాగృహాలు నిర్మించడంతోపాటు ఆయా ప్రాంతాలలో రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య, విద్య, తాగునీరు, విద్యుత్, టెలిఫోన్ నెట్‌వర్క్ సదుపాయాలు మెరుగుపరచాలన్నారు. ఈ దిశగా సమగ్రంగా నివేదిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఈ మెగా ఈవెంట్‌ను దోర్నాలలో నిర్వహించాలని కలెక్టర్ ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య, ఐసిడిఎస్ పీడీ కె.మాధురి, అర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధన్ అలీ, డిఎం,హెచ్ఒ డాక్టర్ డి.సురేష్ కుమార్. డిప్యూటీ డిఇఒ సుబ్బారావు, బిఎస్ఎన్ఎల్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్